రైలు ప్రమాద బాధితులకు 'హెల్ప్‌లైన్'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఒడిస్సా రైలు ప్రమాదంలో జిల్లాకు సంబంధించిన వారి సమాచారం నిమిత్తం 94910 77356, 08572- 242777 హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒడిస్సాలో ఘోర రైలు ప్రమాదానికి సంబంధించిన జిల్లాకు చెందిన ప్రయాణికుల సమాచారం నిమిత్తం జిల్లా సచివాలయంలో హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాకు చెందిన ప్రయాణికులు ఎవరైనా ఉన్నట్లైతే పై నెంబర్లకు సమాచారం తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మామిడి, పాడి రైతులకు

గిట్టుబాటు ధర కల్పించాలి

డిఆర్‌ఒకు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మామిడి, పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాలో రైతుల సమస్యలపై ఏపీ రైతు సంఘం జిల్లా సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు బి.హరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అధికసంఖ్యలో ఉన్న మామిడి రైతులు గిట్టబాటు ధరలేక అలాడుతున్నారని, వారికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ మామిడి పరిశ్రమల యజమానులతో సమావేశం జరిపి నిర్ణయించిన ధర కూడా యాజమాన్యాలు చేయకుండా రైతులకు తక్కువ ఇస్తుంటే అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పరిశ్రమ యజమానులు వ్యాపారస్తులు కుమ్మక్కై మామిడి రైతులను దగా చేస్తున్నారని, మండీలు దగ్గర పట్టిక కూడా ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. అత్యధికంగా పాలరైతులు జిల్లా అధిక సంఖ్యలో వుంటూ జీవనోపాధి పొందుతున్నారని అలాంటి పాల రైతులకు తక్కువ రేటు ఇచ్చి దోపిడీ చేస్తున్నారని వీరికి కూడా గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి సొంత డెయిరీ శివశక్తి ఇతర డెయిరీ కంటే తక్కువ రేటు ఇస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పూనే ఈవిధంగా దోపిడీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలోని రైతాంగ సమస్యలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని రైతులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా మామిడి రైతుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, రైతు సంఘం సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు వినతి చేస్తున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

భూ రిజిస్ట్రేషన్ భారం..

30 శాతం పెరిగిన భూముల ధరలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

భూ రిజిస్ట్రేషన్ భారంగా మారింది. ఈనెల ఒకటో తేది నుండీ రాష్ట్రవ్యాప్తంగా భూముల విలువల 30శాతం పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆమేరకు జిల్లాలో కూడా భూముల విలువలు పెరిగాయి. జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన పెరిగిన 30శాతం భూముల విలువతో క్రయవిక్రయాలు జరపాలని జిల్లా రిజిస్ట్రార్‌కు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. జిల్లా రిజిస్ట్రార్ నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఏఏ గ్రామ పంచాయతీలో భూముల విలువ పెరిగిందనే సమాచారం అందించారు. ముఖ్యంగా జాతీయ రహదార్ల సమీప గ్రామపంచాయతీల్లో 30 శాతం మేరకు ప్రభుత్వం భూముల విలువ పెంచుతున్నట్లు ప్రకటించింది.

ఒకేసారి 30శాతం పెంపు...

ప్రతి ఏటా భూముల విలువపై సర్వే నిర్వహించి ఏఏ ప్రాంతాల్లో భూముల విలువ పెరిగిందనేది రెవెన్యూ అధికార్ల సర్వేల ఆధారంగా భూముల విలువ పెంచుతారు. కరోనా కారణంగా మూడేళ్ళపాటు ప్రభుత్వం భూముల విలువ జోలికి పోలేదు. కరోనా తగ్గుముఖం పట్టిన తరువాత ఏకంగా ఒకసారిగా 30శాతం పెంచడంతో పట్టణ, ప్రధాన గ్రామాల్లో ఖాళీస్థలాలు, ఇండ్ల కొనుగోలు భారంగా మారుతోంది. పెరిగిన భూముల విలువ, రిజిస్ట్రేషన్ కోసం స్టాంప్ డ్యూటీ పెరగడంతో రిజిస్ట్రేషన్లు తగ్గాయి. జాతీయ రహదార్ల వెంబడీ ఉన్న గ్రామ పంచాయతీల్లో 30భూములు విలువ పెరిగింది. జిల్లాలో చిత్తూరు కార్పొరేషన్, నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు మున్సిపాలిటీల్లో భూముల విలువలు పెరిగాయి. జాయింట్ కలెక్టర్ ఛైర్మెన్‌గా ఉన్న కమిటీలో భూముల విలువ పెంపుపై ఇప్పటికే రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులతో చర్చించారు.

వాణిజ్య ప్రాంతాలు, అపార్టుమెంట్స్ ఇలా నివాసయోగ్యమైన ప్రాంతాల్లో భూముల విలువలు పెరిగాయి. జూన్ నుంచి భూములు ప్రభుత్వం పెంచబోతుందని సమాచారం. మే చివరివారంలో జిల్లాల్లో భూరిజిస్టేషన్లు భారీగా పెరిగాయి. జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాటు సబ్‌రిజిస్టార్ కార్యాలయాలు క్రయవిక్రయదార్లతో కిటకిటలాడాయి. ప్రభుత్వం జూన్ ఒకటో తారీఖు నుంచి భూముల విలువ పెంచుతున్నట్లు ప్రకటించడంతో జిల్లాలో క్రయ,విక్రయాలు మద్దగించాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వం ఒక్కసారిగా 30శాతం భూముల విలువ పెంచడంతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు ఇంటి స్థలాలు కొనుగోలు భారం కానుంది.

పంచాయతీలో పెరిగిన భూముల విలువ...

భూముల విలువ పెంచుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన తాజా జీవోతో జిల్లాలోని నగరపాలక, పురపాలికల్లో భూముల విలువ పెరగడంతో పాటు జాతీయ రహదార్ల వెంబడీ ఉన్న దాదాపు 400 గ్రామ పంచాయతీల్లో భూముల విలువ 30శాతం పెరిగింది. ఒక్క చిత్తూరు రూరల్ సబ్‌రిజిస్టార్ కార్యాలయం పరిధిలోని జీడి నెల్లూరు, పెద్దకాలువ, నెల్లేపల్లి, కాణిపాకం, చిగరపల్ల, కొత్తపల్లి, ముత్తిరేవుల, వావిల్‌తోట, పాలకూరు, తవణంపల్లి, కల్వకుంట 11 గ్రామపంచాయతీల్లో భూముల విలువ 30శాతం పెరిగింది.

మార్కెట్ విలువ ఆధారంగా పెరిగాయి..

- శ్రీనివాస్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస్

ప్రభుత్వం మార్కెట్ విలువల ఆధారంగా భూముల విలువ పెంచింది. 2019 నుండీ భూముల విలువ పెంచలేదు. 2020లో పట్టణ ప్రాంతాల్లో భూముల విలువ పెంచారు. 2020 తరువాత కరోనా కారణంగా ప్రభుత్వం భూముల విలువ పెంపు వాయిదా వేస్తూ వచ్చింది. 2023 జూన్ నుండీ భూముల విలువ 30శాతం పెంచుతున్నట్లు ఆదేశాలు అందాయి. ఈమేరకు జిల్లాలో ఏఏ ప్రాంతాల్లో భూముల విలువ పెరిగిందనే విషయాన్ని జిల్లా రిజిస్టార్ కార్యాలయంతో పాటు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నోటిసు బోర్డులో ఉంచడం జరిగింది.

వేగంగా సుందరీకరణ పనులు

సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో ప్రస్తుతం చేపడుతున్న సుందరీకరణ పనులు వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం గాంధీ విగ్రహ కూడలి వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పీసీఆర్ కళాశాల వద్ద జరుగుతున్న రోడ్డు డివైడర్ పనులను పరిశీలించారు. ట్రాఫిక్ స్థిరీకరణలో భాగంగా చేపడుతున్న పనులపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, డీఈ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు పాల్గొన్నారు.

అధికార పార్టీ అండతో భూ కబ్జా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తరతరాలుగా తమ సాగులో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ నేతల అండతో పలువురు దౌర్జన్యం చేస్తున్నారని పెనుమూరు మండలం పల్లి పంచాయతీ మనియానం గుడిపల్లికి చెందిన హర్షవర్ధన్ నాయుడు మీడియాను ఆశ్రయించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు హర్షవర్ధన్ నాయుడు మాట్లాడుతూ తమ గ్రామంలోని సెటిల్మెంట్ భూమిని 88 సెంట్లు భూమిని రేణుక, రాఘవేంద్ర ఆన్లైన్లో అక్రమంగా పట్టా పొంది ఇబ్బందుల గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక అధికార పార్టీ నేతలు అండతో తమ కుటుంబంపై దాడులు చేస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. ఈభూమిపై కోర్టులో కోయసు జరుగుతున్నట్లు తెలిపారు.

'భూ ఆక్రమణను అడ్డుకుంటే దౌర్జన్యం చేశారు'

తమ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా తమ మామిడి తోపులోని కాయలను కోసి తరలిస్తుంటే అడ్డుకున్నందుకు తన భర్తపై దాడిచేసి తీవ్రంగా కొట్టడంతో పాటు కారు అద్దాలు పగలగొట్టరని యాదమరి మండలం తాళ్ళమడుగు గ్రామానికి చెందిన గౌతమి మీడియాను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు గౌతమి మాట్లాడుతూ తాళ్ళమడుగుకు సమీపంలోని కెజిబి కాలనీలోని రెండు ఎకరాల మామిడి తోపు సెటిల్మెంట్ భూమిని ఆదే గ్రామానికి కఠారి గిరీష్, జయలక్ష్మి, చంద్రమ్మలు కబ్జా చేయడానికి చూశారని, అడ్డుకున్న తన భర్త హైకోర్టు లాయర్ దామోదర్‌ను తీవ్రంగా కొట్టి గాయపరచారని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం తన భర్త గాయాలతో వేలూరు సిఎంసీలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా పోరాటం: ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గత నెల రోజులుగా రెజ్లర్లను లైగికంగా వేధించిన బిజెపి మంత్రి బ్రిజ్‌భూషన్ సింగ్‌ను అరెస్టు చేసి న్యాయం చేయాలని నిరసన తెలుపుతున్నా వారిపై పోలీసులతో కొట్టించి రోడ్డుపై కర్కసంగా లాగి వాహనాల్లో పడేయటం దారుణమని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ అన్నారు. నేడు రెజ్లర్లకు మద్దతుగా ఐఎఫ్‌టియు ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెజ్లర్లపై దాడిని ఖండిస్తూ రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టినట్లు తెలిపారు. చిత్తూరు నగర సిపిఐఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జులై నెలాఖరుకు 'జిటి'ని పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండల తహశీల్దార్లు, సర్వే టీమ్స్ ప్రణాళిక ప్రకారంగా జులై నెలాఖరుకు జిటి (గ్రౌండ్ తతి)ని పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జెసి బంగ్లా నుండి జిల్లాలో జరుగుతున్న రీసర్వేపై, భూమి రికార్డుల సర్వే ఏడి, ఆర్డీఓలు, తహశీల్దార్ల, మండల సర్వేయర్లు, రీసర్వే టీమ్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మండల తహశీల్దార్ల, రీసర్వే టీమ్స్ ఒక ప్రణాళిక ప్రకారంగా జులై నెల ఆఖరుకు జిటి (గ్రౌండ్ తతి)ని పూర్తి చేయాలని సంబంధిత రీసర్వే టీమ్స్‌ను ఆదేశించారు. కొన్ని మండలాలలో ఒక్కటి, రెండు గ్రామాలలో జిటి పెండింగ్ ఉన్నాయని, వాటిని వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత మండలాల టిమ్స్‌ను ఆదేశించారు. అలాగే ఏడి ల్యాండ్ సర్వేతో మాట్లాడుకుని టీమ్స్ పెంచుకోవాలన్నారు. సరిహద్దులు రాళ్లు వచ్చివి వచ్చినట్టుగా నాటించి పూర్తి చేసుకోవాలన్నారు. సోమవారం నుండి ప్రోగ్రెస్ తీసుకోవటం జరుగుతుందని సర్వేటీమ్స్‌కు సూచించారు.

పాలసముద్రం, ఎస్ఆర్ పురం, జీడీ నెల్లూరు, వెదురుకుప్పం, కార్వేటి నగర్, విజయపురం యాదమరి, తవణంపల్లి మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు సిబ్బంది తక్కువగా ఉన్నారని అదనంగా సర్వే టీమ్స్‌ను పంపించాలని జెసిని కోరగా పలమనేరు, కుప్పం డివిజన్లో ఉన్న రీసర్వే టీమ్స్‌ను పై మండలాలకు వెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలని ఏడీ సర్వేయర్‌ని ఆదేశించారు. తహశీల్దార్లు, సర్వే టిమ్స్ అందరూ మంచిగా పనిచేస్తున్నారని, ఇంకా మంచిగా పనిచేసి నిర్దేశించి సమయం కంటే ముందుగానే లక్ష్యాలను పూర్తి చేసి రీసర్వేలో జిల్లాను ముందంజలో వుండే విధంగా కృషి చేయాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా లాండ్ అండ్ సర్వే ఏడి కనక ప్రసాద్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడక, సైక్లింగ్‌తో ఆరోగ్యం..: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రస్తుత పరిస్థితుల్లో నడక, సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. ప్రపంచ బైసికల్ డే పురస్కరించుకొని నేచురల్ లవర్స్ అసోసియేషన్, సిప్యాక్, స్పీక్, రైడర్స్ అసోసియేషన్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర యువత ఈ సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గాంధీ విగ్రహం కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎమ్మెస్సార్ సర్కిల్, దర్గా సర్కిల్ మీదుగా గిరింపేట మీదుగా ఆనందా థియేటర్ వరకు సాగింది. ఈసందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో నడక, సైక్లింగ్‌తో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. భూమిని, పర్యావరణాన్ని పరిరక్షించే ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని, నగర ప్రజలు, ఎన్జీవోలు సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో సైకిలిస్టులు వినోన్, భరత్‌రెడ్డి, డాక్టర్ సునీల్, జయంత్, సురేంద్రరెడ్డి, నేచర్ మురళి, రాంబాబు లతో నాటె ఎన్జీవోల ప్రతినిధులు, నగర పాలక అధికారుల, నగర యువత, పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న నగర కమిషనర్ అరుణ

రాజకీయ మనుగడకే పెద్దిరెడ్డిపై విమర్శలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు ఎంపీ రెడ్డప్ప

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరులో రామచంద్ర యాదవ్ అనే వ్యక్తి రాజకీయ మనుగడ కోసమే మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని, జెండా అజెండా లేని వ్యక్తులు మాట్లాడితే సహించమని చిత్తూరు పార్లమెంటు సభ్యుడు ఎన్ రెడ్డప్ప ఘాటుగా విమర్శించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో చిత్తూరు ఎంపీ, ముడా ఛైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్, రాష్ట్ర జానపద కళఅభివద్ధి ఛైర్మన్ కొండవీటి నాగభూషణం శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ మనుగడ కోసం అవాకులు, చవాకులు పేలితే తగిన గుణపాఠమే చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. రామచంద్ర యాదవ్‌పై 16 చెక్ బౌన్స్ కేసులో ఉన్నాయని అటువంటి వ్యక్తి తమ నాయకులపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. లారీలలో జనాలు తీసుకొచ్చి సమావేశం పెట్టి ఏదో మాట్లాడితే సరిపోతుందని అనుకుంటే పొరపాటే అని, ఎన్నికలప్పుడు ఓటర్లకు 2000 రూపాయలు ఇచ్చి చీటర్‌గా నిలిచిన వ్యక్తికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గురించి అర్హత కూడా లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రామచంద్రారెడ్డి పై గెలిస్తే మీ ఇంట్లో పనిమనిషిగా ఉంటానని ఎంపీ రెడ్డప్ప అన్నారు. లేదంటే నువ్వేం చేస్తావో చెప్పు అంటూ సవాల్ విసిరారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు రకరకాలుగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని నోటికొచ్చినట్టు మాట్లాడకుండా ఉంటే మంచిదని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ ఛైర్మన్ హలీం బాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ నాగరాజురెడ్డి, వర్ఫ్‌బోర్డ్ చైర్మన్ అమ్ము, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రరెడ్డి యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

ప్రజాదృష్టి

జిల్లాలో మామిడి పంట కుప్పం నుంచి నగరి వరకు విస్తారంగా ఉంది. దీంతో రైతులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో, జిల్లా విభజన అయిన తర్వాత చిత్తూరు జిల్లాలోని అత్యధికంగా మామిడి తోట రైతులు ఉన్నారు. ప్రతి సంవత్సరం రైతులు లక్షల్లో ఖర్చులు పెట్టి పంట దిగుబడి బాగా రావాలని రకరకాల మందులు వాడటం, ట్రాక్టర్లు పెట్టి దుక్కులు దున్ననడం, పాదులు పెట్టి నీటిని సరఫరా కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఈ సంవత్సరం పూత సమయంలో భారీగా ఉండడంతో రైతులు ఆశపడ్డారు. తీరా పంట వచ్చే సమయానికి దిగుబడి బాగా తగ్గింది. పంట తగ్గడంతో కనీస ధర అయినా అధికంగా వుంటుందని ఆశించిన రైతన్న వ్యాపారస్తుల పుణ్యమాంటూ అధికారులతో ఒత్తిడి తెచ్చి తక్కువ రేటు నిర్ణయించారు. అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాల వైపు ఉంటూ వారు చెప్పిన ధర ప్రకారం తోతాపూరి రకానికి రూ.19లు ధర నిర్ణయించి దీని ప్రకారం యజమానులు రైతుల దగ్గర కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అయితే కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయని పరిశ్రమల యాజమాన్యాలు తక్కువ ధర నిర్ణయించారు. కేవలం రూ.10 నుంచి 12లు మాత్రమే ఇస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఒకపక్క ధరలు లేక అల్లాడుతున్న సమయంలో ప్రకతి వైపరీత్యం వలన భారీ వర్షాలకు ఉన్న పంట కూడా రాలిపోవడంతో రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన పంటలకు ఇన్సూరెన్స్ కల్పిస్తామని చెప్పినా రైతులకు ఎందుకు ఇన్సూరెన్స్ కల్పించడం లేదో చెప్పాలి. చిత్తూరు జిల్లాలో రోజురోజుకీ మామిడి గుజ్జు పరిశ్రమలు పుట్టుకొస్తున్నాయి. రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ తక్కువ ధరలతో మామిడికొని రకరకాలుగా తయారు చేసి నిల్వ చేసుకుని అధికధరలకు అమ్ముకుని కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

– విజిఆర్

గృహప్రవేశాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గృహప్రవేశాలను వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ పద్మనాభం అన్నారు. శనివారం మండలంలోని పాలేరు సచివాలయ పరిధిలోని జగనన్న కాలనీ ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి గృహప్రవేశాలు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు త్వరగా బిల్లులు మంజూరు చేసి వారికి సొంత ఇంటిలో నివాసయోగం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గుణశేఖర్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, సచివాలయ సైట్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: సమిష్టి కృషితో మండలంలో జగనన్న గృహాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి

అధికారి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జులై నెలాఖరులోగా మండలంలో 470 గృహాల నిర్మాణం జరగాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలందరికీ ఇళ్ళు నిర్మాణంలో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రగతి కనబరచాలని ఎంపిడిఒ అన్నారు. ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు సిబ్బంది లబ్ధిదారులతో మాట్లాడి వారికి కావల్సిన సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, విస్తరణ అధికారి పవన్‌కుమార్, వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళా సంఘ సభ్యురాలిగా చేరాలి

ప్రజాశక్తి-సోమల: ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా అర్హత కలిగిన ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలనే లక్ష్యంతో సోషల్ మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం శివ తెలిపారు. శనివారం వల్లిగట్ల పంచాయతీలో వల్లిగట్ల సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని సంఘ సభ్యురాలుతో పాటు కుటుంబంలోని సభ్యులందరూ పిఎంజెజెబివై, పీఎం ఎస్‌బివై ఇన్సూరెన్స్‌లను ఉపయోగించుకోవాలని, అదేవిధంగా అర్హత ఉన్న ప్రతి మహిళా సంఘ సభ్యురాలుగా చేరాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహిళలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిసి, సంఘమిత్రలు, వీవో లీడర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ద్రౌపది అమ్మవారి సేవలో వైసీపీ నేత

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చవటగుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీకష్ణ ద్రౌపది ధర్మరాజుల ఆలయంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నేత నూకతోటి రాజేష్, స్థానిక నాయకులతో కలిసి ద్రౌపది అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డి రాజేష్‌ను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ఆలయ పండితులు వేద మంత్రాలతో, అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి ఆయనతో వచ్చిన నాయకులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భానుప్రకాష్ రెడ్డి, మునిరెడ్డి, కార్యనిర్వాహకులు కొండారెడ్డి, పేట ధనుంజయ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, హరినాథ్ రెడ్డి, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

కులంపై ఆరాతీయడంతో ఫిర్యాదు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని ఏడూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు దండపల్లిలో కటింగ్ చేసుకోవడానికి షాప్ దగ్గరికి వెళ్ళగా షాప్ నిర్వాహకులు మీరు ఏ కులం, ఎక్కడి నుండి వచ్చారని ఆరాతీసి కటింగ్ చేయనని పంపించాడు. దీంతో వారు గంగవరం ఎస్ఐ ప్రతాపరెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ స్పందించి ఇద్దరు కానిస్టేబుల్ గ్రామానికి పంపించి ఫిర్యాదుపై ఆరా తీయించారు. ఆ సంఘటన వాస్తవం అని తేలడంతో ఎస్ఐ షాప్ నిర్వాహకుడిని హెచ్చరించారు. ఇకమీదట అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని అందరూ సమానమేనని, ఇకమీదట ఇలా జరిగితే కేసు నమోదు చేస్తామని షాప్ నిర్వాహకుడికి ఎస్ఐ హెచ్చరించారు.

కుప్పంలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలో ఈనెల 10, 11, 12 తేదీల్లో చంద్రబాబు పర్యటన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కార్యకర్తలు, నాయకులతో భేటీ కానున్నట్లు పార్టీ నాయకులు తెలియజేశారు. త్వరలో చంద్రబాబు పర్యటన ఖరారు తేదీలను ప్రకటిస్తున్నట్లు వారు తెలియజేశారు. పూర్తిగా నాలుగు మండలాల్లోని కార్యకర్తలు, నాయకులతో కుప్పం నియోజకవర్గ స్థితిగతులు తెలుసుకోవడానికి ఈ పర్యటన ఉంటుందని వారు తెలియజేశారు. దీంతో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లకు మండల పార్టీ అధ్యక్షులు కసరత్తు చేస్తున్నారు.

పగలే వెన్నెలను తలపిస్తున్న వీధి దీపాలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలోని పురవీధులలో విద్యుత్ దీపాలు పగలు కూడా వెన్నెలను తలపిస్తున్నాయి. ఈ విషయమై స్థానిక వాలంటీర్లు సచివాలయ సిబ్బందికి తెలియపరిచినా పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం విద్యుత్ ఆదాచేయాలని ప్రయత్నిస్తున్నా గ్రామాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి రాత్రిపూట మాత్రమే వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సైక్లింగ్ చేయండి... ఆరోగ్యంగా ఉండండి

ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం

సోమల

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు రాజా ఆదేశాల మేరకు డాక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ సైకిల్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ కుమార్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. మండల ఆరోగ్య వైద్యాధికారి రాజేశ్వరి సైక్లింగ్ చేయండి.. గుండె జబ్బులు నివారించండి, సైక్లింగ్ చేయండి.. అధిక క్యాలరీలు కరిగించండి, సైక్లింగ్ చేయండి.. చక్కర వ్యాధిని అదుపులో పెట్టుకోండి అనే నినాదాలతో, ప్లకార్డ్ ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారిణి మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా అందరికీ గుండె జబ్బులు, ఊబకాయం, చక్కర వ్యాధి, హై బిపి, థైరాయిడ్, క్యాన్సర్ తదితర వ్యాధులకు బలవుతున్నారన్నారు. నడక, స్విమ్మింగ్, సైక్లింగ్ లాంటి శారీరక శ్రమ లేకపోవడంతో పై వ్యాధులు ఎక్కువగా ఈ మధ్య కాలంలో యువతకు కలుగుతున్నాయని తెలిపారు. అందుకే వీలైనంత వరకు ప్రతిఒక్కరూ సైక్లింగ్ చేయడంతో ఈ వ్యాధులన్నీ అదుపులో వుంటాయని అవగాహన కల్పించారు. సిహెచ్ఒ కాంతమ్మ, పిహెచ్ ఎన్ పార్వతమ్మ, ఎంపిహెచ్ఎస్ పంకజం, ఎంఎల్‌హెచ్‌పి గీత, ఏఎన్ఎంలు వెంకటేశ్వరి, గాయత్రి, సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

సోమల: ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సోమల, సదుం మండలాలలోని వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించి ప్రజలకు సైకిల్ తొక్కడంతో కలిగే శరీర ఆరోగ్య పరిస్థితులపై వివరించారు. సదుం, సోమల, కందూరు, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ రోజూ 30 నిమిషాలు సైకిల్ తొక్కడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రజలకు వివరించారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని కోగిలేరులో, రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ శీను, సర్పంచ్ రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి గణపతి, సూపర్‌వైజర్ రాధాకష్ణ, ఏఎన్ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదలకు చేయూత

ప్రజాశక్తి-రామకుప్పం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవరత్నాలతోనే అభివద్ధి సాధ్యమవుతుందని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరూరు, గిడ్డపల్లి, పాముగానిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్సీ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ఇంటి స్థలాలతో పాటు గహ నిర్మాణాలు చేపడతామన్నారు. గ్రామ వీధుల్లో డ్రైనేజీలు, రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు సమస్యలు లేకుండా అధికారులు, పంచాయతీ పాలకులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి రూ. లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వివిధ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందారని ప్రజలకు గుర్తు చేశారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, ఉన్నత విద్య, ఉపాధి, బ్యాంకు రుణాలు, స్వయం సహకార సంఘాలకు చేయూత, వద్ధులకు పెన్షన్లు, రైతన్నలకు రైతు భరోసా తదితర వాటిని అమలు చేసి రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తలుచుకునింటే జగన్ పాదయాత్ర సాగేదా..!



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తలుచుకొని ఉంటే ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్ర సజావుగా సాగేదా అని జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల పాదయాత్ర చేస్తే టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. యువగలం కార్యక్రమానికి రాయలసీమ మొత్తం మూడు జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దీన్ని చూసి ఓర్వలేక అక్కడక్కడా వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని ఇవి సమంజసం కాదన్నారు. ఇకనైనా వైసీపీ శ్రేణులు ప్రభుత్వం పరంగా నారా లోకేష్ పాదయాత్రకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి సహకరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవిలో కూర్చోవడం ఖాయమని, దీన్ని గుర్తించుకుని వైసీపీ శ్రేణులు మసులుకోవాలని హితవు పలికారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మున్సిపల్ పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం పలమనేరు మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ ఎఐటియుసి కార్యదర్శి మంజునాథబాబులు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ ప్రతి కార్మికునికి వివరాలు తెలియజేయాలని, ప్రతి సంవత్సరం కార్మికులకు యూనిఫాం, సోపు, నూనె, చెప్పులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు హెచ్చరించారు. సమావేశంలో పలమనేరు మున్సిపల్ పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గంగవరం ఉన్నత పాఠశాల, మేలుమాయి ఉన్నత పాఠశాలలను శనివారం పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాడు-నేడు పనులు నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వర్తించే అన్ని పథకాలు సక్రంగా విద్యార్థులకు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నాడు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించి విద్యార్థులలో ఉత్తీర్ణత పెంచాలని ఆయన సూచనలు ఇచ్చారు. విద్యార్థుల దగ్గర తిరిగి పాత పుస్తకాలు తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మంజూరైన పాఠశాల భవనాలు అర్ధాంతంగా ఉండటంతో పాఠశాల ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేయాలని చెప్పారు. సబ్‌కలెక్టర్ శివయ్య, ప్రధానోపాధ్యాయులు, ఐఈఆర్ఎఫ్ శాఖ సురేఖ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని బోయవీధిలో జరుగుతున్న నాడు-నేడు పనులను, జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను శనివారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పరిశీలించారు. బోయవీధిలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇంటికి వెళ్లి సబ్జెక్టుల వారీగా నోట్ బుక్స్‌ను పరిశీలించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం సిఆర్పిలతో సమావేశం నిర్వహించి వారి పనితీరుపై అసంతప్తి వ్యక్తం చేశారు. ఏకోపాధ్యాయులు పాఠశాలలో అవసరమైతే బోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ స్కూలుకు సెలవు ప్రకటించకుండా సిఆర్‌పిలు బాధ్యతలు తీసుకొని స్కూలును నడిపించాలని సూచించారు. స్కూలు మూసివేసిన ఘటనపై చాలా పత్రికల్లో ఆర్టికల్స్ వచ్చాయని, అలా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఆర్‌పిలపై, సంబంధిత మండల విద్యాశాఖ అధికారిపై ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి, జిల్లా సైన్స్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, సిఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలు ఆగవు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు ఆగవని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య డిమాండ్ చేశారు. శనివారం గంగాధర నెల్లూరు మండలం రెవెన్యూ కార్యాలయం వద్ద పలువురు వైద్య ఉద్యోగులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉత్తేజపరిచేలా సమస్యల సాధనకు యూనియన్ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జీడీ నెల్లూరు తాలూకా అధ్యక్షులు కెఆర్ జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలను చట్టబద్ధత చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను సత్వరం రెగ్యులర్ చేయాలని తెలిపారు. బంగారుపాళ్యం కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లా కోశాధికారి దేవకుమార్ మాట్లాడుతూ 11వ పిఆర్సి బకాయిలు ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమన్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీ, జీడీ నెల్లూరు తాలూక ఇన్‌ఛార్జ్ మనోజ్ మాట్లాడుతూ పెండింగ్‌లోని డిఎ బకాయిలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎంపిహెచ్ఈవో అండ్ సీహెచ్‌వో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ సిపిఎస్‌ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉద్యోగాలు చేసుకోవాల్సిన ఉద్యోగస్తులను నేడు రోడ్లపైకి తీసుకురావడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఎపిజిఈఎ మహిళా వింగ్ జిల్లా అధ్యక్షులు భాగ్యమేరి, కోశాధికారి శైలజ లు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు అందాల్సిన బెనిఫిట్స్ సకాలంలో అందిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు.

దీక్ష ఆపేదే లేదు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో జర్నలిస్టులపై బనాయించిన అక్రమ పోలీసు కేసుకు నిరసనగా శుక్రవారం నుంచి జనసేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతోంది. శనివారానికి ఈ దీక్ష రెండో రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నెల 5వ తేదీ మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఓ వ్యక్తి మద్యం సేవించి మతిచెందాడని, అనుమానంతో ఎస్ఐని వివరణ కోరినందుకు, గ్రూపుల్లో పోస్ట్ చేసినందుకు పాత్రికేయుల పైన, నాపైన నకిలీ ఎఫ్ఐఆర్ సష్టించి, కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయంత, తహశీల్దార్ పుల్లారెడ్డిలను ప్రశ్నించారు. మత దేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించాలని, మతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తహశీల్దార్‌లు మాట్లాడుతూ మీ డిమాండ్లను పై స్థాయి అధికారులకు తెలియజేస్తామని చెప్పారు. పొన్న యుగంధర్‌కు షుగర్ లెవెల్స్ తగ్గాయని, ఇదేవిధంగా దీక్ష కొనసాగిస్తే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, శరీరానికి ఏదో ఒక ఆహారం తీసుకోవాలని డాక్టర్ సురేఖ తెలిపారు.

దీక్షను భగ్నం చేసిన పోలీసులు

మండలంలోని హెడ్‌క్వార్టర్‌లో పాత్రికేయులపై అక్రమంగా బనాయించిన కేసులకు నిరసనగా గత రెండు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు జనసేన నాయకులు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్‌ను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని, వైద్య పరీక్షలకు తరలించినట్లు స్థానికులు చెప్పారు. ఈ సందర్భంగా వారు పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



ప్రజాశక్తి-పలమనేరు: సాటి మనిషికి సహాయం చేయాలంటే ఎంతో మానవత్వం ఉండాలి అంటారు. ఇదే క్రమంలో జంతువులకు, పక్షులకు సహాయం చేయాలంటే అమితమైన మానవత్వం ఉండాలి. అలా చేసిన సంఘటన పలమనేరు పోలీసుల రూపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. విధుల నిమిత్తం జల్లిపేట సమీపంలో పలమనేరు ఎస్సై సుబ్బారెడ్డి బందం వెళ్తుండగా కరెంట్ షాక్ కొట్టి రెండు రామచిలుకలు ఉండటం గమనించిన వారు వెంటనే స్పందించి రామచిలుకలను తమ వెంట తీసుకువచ్చి పలమనేరు వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స చేయించి ఇంకా మానవత్వం ఉందని నిరూపించారు. ఈ సంఘటన చూసిన పలువురు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

తండ్రిని హతమార్చిన తనయుడు

ప్రజాశక్తి-రామకుప్పం: తనయుడు తండ్రిని హతమార్చిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువుల కథనం మేరకు వివరాలు... మండల పరిధిలోని చింతకుప్పం గ్రామానికి చెందిన సుబ్రమణ్యం (47) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన కుమారుడు (17) ఇంటివద్దే ఉంటూ చెడు అలవాట్లకు బానిసయ్యాడు. శనివారం తండ్రిని మద్యం సేవించేందుకు డబ్బు ఇవ్వమని దుర్భాషలాడాడు. ఇద్దరి మధ్య మాటకు మాట పెరిగి పక్కనే ఉన్న కర్రతో సుబ్రమణ్యం తలపై కొడుకు కొట్టడంతో అతను ఇంటిముందే కుప్పకూలి మతి చెందాడు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విఫలమైన దొంగతనం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి ప్రయత్నం చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై షేక్షావలి కథనం మేరకు వివరాలు... మండలంలోని మెదవాడ గ్రామం సమీపంలో చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారి పక్కనే ఉన్న జి సుబ్రహ్మణ్యం నాయుడు కుమారుడు రామ్మూర్తి నాయుడు ఇంట్లో గుర్తుతెలియని దుండగులు మాస్కులు ధరించి శుక్రవారం రాత్రి నాలుగు గంటల సమయంలో ఇంట్లోకి చొరబడి గడ్డపారతో తలుపులు పగలగొట్టే ప్రయత్నం చేయగా, తలుపులు తెర్చుకోకపోవడంతో తలుపుపై పెట్రోలు పోసి తగలబెట్టారు. మంటలు చెలరేగడంతో రోడ్డుపై వెళుతున్న గ్రామస్తులు ఆగి ఇంటి వైపు రావడంతో దుండగులు పరారయ్యారు. అయినా తలుపులు బ్రేక్ కాకపోవడంతో ఇంట్లో ఎలాంటి దొంగతనం జరగలేదు. రామ్మూర్తి నాయుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్వేటినగరం సిఐ చంద్రశేఖర్, ఎస్సై షేక్షావలి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజ్‌లో దుండగులను గుర్తించి త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఎస్ఐ షేక్షావలి మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని దుండగులు గ్రామాలలో అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ చరవాణి 9440900692 నెంబర్‌కి సమాచారం అందించాలని కోరారు.

కుక్క మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల పరిధిలో కుక్క మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. గొడుగు చింత గ్రామంలోని జనజీవన పరిధిలో నాటు బాంబు తిని కుక్క మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 624 of 2022
O.S.No. 459 of 2017
Between:
G.Mangamma .... Petitioner/Plaintiff
And :
S.Narasimhulu and others ... Respondents/Defendants
NOTICE TO 7TH RESPONDENT
To
R7.M.Sujatha, W/o Hari,
D/o Late S.Narasimhulu,
Residing at Thumbapalyam Village & Post,
Bangarupalyam Mandal,Chittoor District
Madam
It is hereby brought to your notice that the above named petitioner/plaintiff filed a above petition for bring the LRs of deceased 1st defendant by name S.Narasimhulu. The petition is posted for your appearance on 13.06.2023. So tht you are hereby ordered to appear before the Court on **13-06-2023 at about 10-30 A.M** either in person or through pleader and answer the said petition.failing which the matter will be heard and determined in you absence.
(B.O)
Sd/- C.K.RAGHU
Advocate for Petitioners

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 625 of 2022
O.S.No. 459 of 2017
Between:
G.Mangamma .... Petitioner/Plaintiff
And :
S.Narasimhulu and others ... Respondents/Defendants
NOTICE TO 7TH RESPONDENT
To
R7.M.Sujatha, W/o Hari,
D/o Late S.Narasimhulu,
Residing at Thumbapalyam Village & Post,
Bangarupalyam Mandal,Chittoor District
Madam
It is hereby brought to your notice that the above named petitioner/plaintiff filed a above petition for bring the LRs of deceased 1st defendant by name S.Narasimhulu. The petition is posted for your appearance on 13.06.2023. So tht you are hereby ordered to appear before the Court on **13-06-2023 at about 10-30 A.M** either in person or through pleader and answer the said petition.failing which the matter will be heard and determined in you absence.
(B.O)
Sd/- C.K.RAGHU
Advocate for Petitioners

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 626 of 2022
O.S.No. 459 of 2017
Between:
G.Mangamma .... Petitioner/Plaintiff
And :
S.Narasimhulu and others ... Respondents/Defendants
NOTICE TO 7TH RESPONDENT
To
R7.M.Sujatha, W/o Hari,
D/o Late S.Narasimhulu,
Residing at Thumbapalyam Village & Post,
Bangarupalyam Mandal,Chittoor District
Madam
It is hereby brought to your notice that the above named petitioner/plaintiff filed a above petition for bring the LRs of deceased 1st defendant by name S.Narasimhulu. The petition is posted for your appearance on 13.06.2023. So tht you are hereby ordered to appear before the Court on **13-06-2023 at about 10-30 A.M** either in person or through pleader and answer the said petition.failing which the matter will be heard and determined in you absence.
(B.O)
Sd/- C.K.RAGHU
Advocate for Petitioners

IN THE COURT OF THE VIII th ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR
G.O.P.No: 167 of 2023
Between: 1.Minor K.Poojitha. 2.Minor K.Udith Tej.
Minors 1 & 2 are rep. by their natural mother,
next friend guardian 2nd petitioner K.Jaya Sri
3.K.Jaya Sri ... Petitioners.
And:
NIL ....Respondent.
GENERAL PUBLIC NOTICE
As per the orders of the **Hon'ble VIIIth Additional District Judge, Chittoor** in the above case, I am giving this public notice to the general public that the 3rd petitioner K.Jaya Sri W/o late K.Kumara Raja, resident of D.No: 10-179, Gandhi Road, Opp. to District Court, Chittoor town & district, has filed the above case seeking permission being natural mother of her minor 1st and 2nd petitioners by names Minor K.Poojitha and Minor K.Udith Tej to permit her to sell the **2/9th** undivided share of right and title of the minor petitioners 1 & 2 over the properties as mentioned in the schedule hereunder which were shown as 'A'-schedule properties in the above G.O.P.No: 167/2023 on behalf of the minor petitioners 1 & 2 as natural mother and guardian to them and to execute the Registered Sale deed on behalf the minor Petitioners 1 & 2 to any interesting third party purchasers wholly or partly for the **welfare and benefit of the minors 1st & 2nd petitioners** and as such if any body has any claims or objections over the notice schedule properties mentioned hereunder shall appear before the said court on **21-06-2023** at about 10.30 a.m., and file your objections, otherwise the court will pass appropriate orders in the above case.
Schedule
Chittoor district-Chittoor Sub-district-Chittoor town & Municipal Corporation-Chittoor mandal-Kattamanchi revenue village-S.No;426/5 Reserve Police colony area/Vijaya Nagar colony-IIIrd main street-House sites in Plot Nos: 22 & part plot No: 21, admeasuring: 4,465.12 sft and in this Residential apartment called "**Anjanadri Apartment**"-FULLY FINISHED RESIDENITAL FLATS_**bearing Municipal D.No: 22-929/10-A2, 22-929/10-A6 & 22-929/10-A14** shown hereunder as per vide 'C' schedule of the Regd. Development agreement deed cum G.P.A. deed No; 5948/2013 dt.02-12-2013 of S.R.O of Chittoor

FLOOR	:FLAT No/D.No:	SQ.FT	Proportionate Un-Divided share of right in total site of 4,465.12 sft.
1. GROUND FLOOR	: 102/ D.No: 22-929/10-A2	1,072 sft.	271.6 sft. or 30.1 Sq.yards
2. FIRST FLOOR	203/ D.No: 22-929/10-A6	1,350 sft.	342.1 sft. or 38.0 Sq.yards.
3. FOURTH FLOOR	502 D.No: 22-929/10-A14	1,072 sft.	271.6 sft. or 30.1 Sq.yards.

Total 3 Flats and total **Car parking area an extent of 300 sft for three flats** in the stilt.
Sd/- V.Lokanadha Naidu, Advocate for Petitioners.